## 5. కురుపుల వ్యాధి

ఈ వ్యాధిని "ఎపిజూయాటిక్ అల్సరేటివ్ సిండ్రోం" అని కూడా అంటారు. ఈ వ్యాధి బ్యాక్టీరియా, వైరస్ మరియు ఫంగస్ వలన వస్తుంది. ఈ వ్యాధి సాధారణంగా నల్ల చేపలైన కొర్రమేను, మట్టగిడస, ఇంగిలాయి, జెల్లా, మొదలగు వాటికి సోకుతుంది. ఈ తెల్ల చేపలకు కూడా సోకుతుంది. శరీరంపై పుండ్లు ఏర్పడడం వలన వీటిని "అల్సరేటివ్ సిండ్రోం" అని అంటారు. వ్యాధి తొలి దశలో ఎరుపు లేదా బూడిద రంగు మచ్చలు ఏర్పడి క్రమంగా అవి లోతైన పుండ్లుగా మారుతాయి. చేపల రెక్కలు కుళ్ళి ఊడిపోతాయి. యాంటిబయాటిక్స్ రోజుకు 100 గ్రాముల చొప్పున 6 నుండి 8 రోజులు కలపాలి.



### నివారణ చర్యలు

1. బ్రోమిన్ (5%) లేదా బెంజాల్ కోనియం క్లోరైడ్ (BKC) ద్రావణమును ఒక ఎకరానికి ఒక లీటర్ చొప్పు చల్లాలి.
2. మేతలో చేప బరువు ఆధారంగా ఒక టన్ను చేపకు ఎండ్రోఫ్లాక్సిన్ 100 గ్రాములు మరియు డాక్సీ యాంటిబయాటిక్స్‌ను రోజుకు 100 గ్రాముల చొప్పున 6 నుండి 8 రోజులు కలపాలి.
3. తక్కువ సాంద్రతతో చేపల పెంపకం చేపట్టాలి.
4. చెరువు అడుగుభాగంలో మురుగుడు లేకుండా యాజమాన్యం పద్ధతులు పాటించాలి.
5. ఎకరానికి 50 కేజీల గుల్ల సున్నము మరియు 30 కేజీల సాధారణ ఉప్పును కలిపి నీటిలో చల్లాలి.
6. CIFAX అనే మందును వాడాలి.




పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం

కృషి విజ్ఞాన కేంద్రం

మామునూర్, వరంగల్ జిల్లా.



పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం


# కృషి విజ్ఞాన కేంద్రం

మామునూర్, వరంగల్.

# చేపలలో వచ్చే వివిధ వ్యాధులు మరియు నివారణ




డా॥ జి. గణేష్ - మత్స్య శాస్త్రవేత్త

డా॥ ఎన్. రాజన్న - ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి

# చేపలలో వచ్చే వివిధ వ్యాధులు మరియు నివారణ చర్యలు

చేపల పెంపకంలో, చేపలకు కావలసిన సహజ సిద్ధమైన ఆహారంపై ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. దీనివలన చేపలకు ఆహార లోపం ఏర్పడుతుంది. ఈ పరిస్థితిని అధిగమించుటకు రైతులు చేపలకు అదనపు ఆహారమును అనగా నూనె తీసిన తవుడు వేరుశనగ చెక్క, ప్రతి చెక్క పొద్దు తిరుగుడు చెక్క మొదలైనవి దాణా రూపంలో ఇస్తున్నారు. మేతల సాంద్రత పెరుగుట వలన నీరు మరియు మట్టి గుణాలు మారుట వలన చేపలు ఒత్తిడిని గురై వ్యాధులు సోకటం మరియు వ్యాధులు వ్యాధులు సోకిన చేపల నివారణకు మందులు వాడటం వలన ఖర్చు పెరుగుతున్నది. ఆరోగ్యవంతమైన చేప సహజసిద్ధమైన రంగును కలిగి ఉంటుంది. చేపలు ఎప్పుడు నీటిలోనే ఉంటాయి. నీటిపైన ఈదుటగానీ, ముట్టెలు పైకి ఎత్తి గాలిపీల్చుకొనటం గానీ కనబడదు. వ్యాధిగ్రస్థమైన చేప లక్షణాలు ఈ క్రింది విధంగా ఉంటాయి. అవి నీటిపై మందకోడిగా ఈదుతూ అకస్మాత్తుగా ఎగిరిపడుట, నీటిలో ఈదుటకు కావలసిన శక్తి క్రమంగా క్షీణిస్తూ ఉండుట, సమస్యయమును, స్థిరత్వంను కోల్పోయి ప్రతి స్పందన లోపించుట. అతి కష్టంగా శ్వాసక్రియ జరుపుతూ నోటిని తెరుచుకొని నీటిపై ఈదును. చెరువు గట్టు అంచులకు, చెట్టు కొమ్మలకు రుద్దుకొనుచూ ఈదును, చర్మంపైన మొప్పల పైన జిగురు (మ్యూకస్)ను అధికముగా స్రవించుట, శరీరపు సహజ వర్ణము తగ్గి పాలిపోయిన రంగు కనబడుట, తల పెద్దదిగాను తోక సన్నగా ఉండుట, కళ్లు ఉబ్బి బయటికి పొడుచుకువచ్చుట, పొట్ట (ఉదరము) ఉబ్బి ఎరుపురంగు ద్రవముతో ఉండుట, మొప్పలు (శంఖులు) ఎరుపు రంగు తగ్గి తెల్లబడుట మరియు కుళ్ళిపోవుట, ఆహారము తక్కువగా తీసుకొనుట లేదా పూర్తిగా మానివేయుట.

## చేపలకు వ్యాధులు సోకుటకు గల కారణాలు

1. వ్యాధిని కలిగించే కారకములు నీటిలో (పర్నాజీవులు, శిలీంద్రాలు, బ్యాక్టీరియాలు) మొదలగునవి.
2. అధిక సాంద్రతతో చేపలను వేసి పెంచుట వలన.
3. నీటి గుణాలలో మార్పులు వచ్చుట వలన (కలిగిన ఆక్సిజన్ విలువలు చాలా తక్కువ ఉండుట, విషవాయువులు ఎక్కువై నీరు కాలుష్యం అవ్వడం)
4. చేపలు ఒత్తిడికి గురి అగుట వలన.

## చేపలలో వచ్చే వివిధ వ్యాధులు

### 1. శంఖు జలగ వ్యాధి

ఈ వ్యాధి డాక్టైలోగౌరస్ అనే ప్లాట హెల్మంత్ ప్రోటోజోవా పరాన్నజీవి వలన కలుగుతుంది. ఇవి ముఖ్యంగా చేపల శంఖులలో అవసరమేర్పరుచుకొని అక్కడ కణజాలమును కోరికి ఆహారముగా తీసుకుంటాయి. ఈ వ్యాధి వలన చేపల శంఖు రంగు పాలిపోయి నీటిలో కలిగిన ఆక్సిజన్ తీసుకోలేవు. ఈ పరాన్న జీవులు చేప పిల్లల నర్సరీ చెరువులలో ఎక్కువగా సోకుతూ ఉంటాయి. ఈ పరాన్నజీవి ఒకేసారి 200 గుడ్లను విడుదల చేస్తుంది.



#### నివారణ చర్యలు

1. మాలాధియాన్ ఒక ఎకరానికి 75 నుండి 100 మి.లీ.లు నీటిలో చల్లాలి.
2. మంచి పోషక విలువలు కలిగిన ఆహారమును చేపలకు ఇచ్చుటవలన ఈ వ్యాధిని నియంత్రిచవచ్చును.
3. ఆల్బెండజోల్ అనే మందును 10 గ్రాములు ఒక టన్ను చేపకు 5 రోజుల వరకు ఇవ్వాలి.

### 2. చేప పేను వ్యాధి

ఈ వ్యాధిని ఆర్గులెస్ వ్యాధి అను కూడా పిలుస్తారు. ఈ పరాన్నజీవి చేపలు శరీరంపై జీవిస్తూ ఉంటుంది. ఇది దాదాపు గుండ్రముగా లేదా అండాకారంలో ఉంటుంది. నోటి భాగములో బలమైన కొక్కాల్లు ఉండుటవలన ఈ పరాన్నజీవి చేప శరీరమును గట్టిగా పట్టుకొని ఉండుటకు దోహదపడతాయి. ఈ పరాన్న జీవులు అధిక సంఖ్యలో చేపల శరీరంపై సోకుట వలన చేపలు సమతాస్థితిని కోల్పోతాయి. రక్తహీనత ఏర్పడుతుంది మరియు చేపలు ఆహారం కూడా మానివేసి నీటిపై టపాటపా మని కొట్టుకుంటాయి.

#### నివారణ చర్యలు



1. తక్కువ సాంద్రతలో చేపల పెంపకం చేపట్టాలి.
2. సేంద్రియ ఎరువులను మరియు మేతలను నియత్రించాలి.
3. సైఫర్ మైత్రిన్ ద్రావణంను 100 మి.లీ. చొప్పున 4 నుంచి 5 రోజులు వాడాలి.
4. ట్యాక్ టాక్ అనే ద్రావణాన్ని 150 మి.లీ. ఒక ఎకరానికి వాడుకోవచ్చు.

### 3. హీమో రెజిక్ సెప్టిసిమియా (ఎరుపు వ్యాధి)

ఈ వ్యాధిని పొట్ట ఉబ్బు వ్యాధి మరియు రెడ్ జీసీజ్ అనే పేర్లతో పిలుస్తారు. ఈ వ్యాధి ఎరోమోనాస్ హైడ్రోపిల్లా అనే బ్యాక్టీరియా వలన వస్తుంది. ఈ వ్యాధి సోకిన చేపలు అధిక సంఖ్యలో చనిపోతాయి. చేప ఉదర కుహరము, ప్రేగులు పసుపు లేదా ఎరుగు రంగు ద్రవముతో నిండుట వలన పొట్ట ఉబ్బినట్లు కనబడుతుంది. పేగులు మరియు పాయువు వాచి ఎర్రబడతాయి. కండ్లు బయటకు పొడుచుకు వస్తాయి. పోలుసుల కుదుళ్లలో ద్రవము చేరి వాటిని నొక్కినప్పుడు పాయువు నుండి రక్తము మరియు జిగురు బయటకు వస్తాయి. ఈ వ్యాధికి సోకిన చేపలు నీటిపైన వలయాకారంలో తిరిగి చనిపోతాయి.





#### నివారణ చర్యలు

1. బ్రోమిన్ (5%) లేదా బెంజాల్ కోనియం క్లోరైడ్ (BKC) ద్రావణమును ఒక ఎకరానికి ఒక లీటర్ చొప్పున చల్లాలి.
2. మేతలో చేప బరువు ఆధారంగా ఒక టన్ను చేపకు ఎంట్రోఫ్లాక్సిన్ 100 గ్రాములు మరియు డాక్సీ సైక్లిన& (2%) యాంటిబయాటిక్స్‌ను రోజుకు 100 గ్రాముల చొప్పున 6 నుండి 8 రోజులు కలపాలి.
3. తక్కువ సాంద్రతతో చేపల పెంపకం చేపట్టాలి.
4. చెరువు అడుగు భాగంలో మురుగుడు లేకుండా యాజమాన్యం పద్ధతులు పాటించాలి.
5. నీటి గుణాలను ఎప్పటికప్పుడు పరిరక్షించుకోవాలి.

### 4. తాటాకు తెగులు

ఈ వ్యాధి "ఫెక్సిబాక్టర్ కాలుమ్నారిస్" అనే బ్యాక్టీరియా వలన సోకుతుంది. ఈ బ్యాక్టీరియా సన్నగా పొడవుగా ఉండి చేప తోక భాగంలో మరియు మొప్పలోను ముందు సోకుచుంది. చేప శరీరము మొప్ప కణజాలమును తొలిచివేసి కృశింపజేయుట వలన మొప్పలు తాటాకు రంగులోకి మారుతాయి. ఈ వ్యాధి తీవ్రస్థాయిలో ఉన్నప్పుడు శరీరంపై బూడిద రంగు, పసుపు రంగు మచ్చలు ఏర్పడుతాయి. ఈ వ్యాధి సాధారణంగా చలికాలంలో ఎక్కువగా సోకుతుంది. శీలావతి చేపలు అధిక సంఖ్యలో చనిపోతాయి.



#### నివారణ చర్యలు

1. బెంజాల్ కోనియం కోరైడ్ (BKC) లేదా బ్రోమిన్ (5%) ద్రావణమును ఎకరానికి ఒక లీటర్ చొప్పున చల్లాలి.
2. మేతలో చేప బరువు ఆధారంగా ఒక టన్ను చేపకు అల్బెండజోల్ లేదా ఫ్లూరజోల్ మరియు సల్ఫామిథాక్సి క్లోరైడ్ యాంటీబయాటిక్స్ రోజుకు 100 గ్రాముల చొప్పున 6 నుండి 8 రోజులు కలపాలి.
3. తక్కువ సాంద్రతలో చేపల పెంపకం చేపట్టాలి.
4. చెరువు అడుగుభాగంలో మురుగుడు లేకుండా యాజమాన్య పద్ధతులు పాటించాలి.
5. నీటి గుణాలను ఎప్పటికప్పుడు పరిరక్షించుకోవాలి. నీరు ఆకుపచ్చ రంగులోకి ఉండేటట్లు చూసుకోవాలి.